# బడి గంటలు




దేవినేని రత్నాకరరావు

**పాత్రలు:**

అవతారం—బడిపంతులు.
నరిసిగాడు—మాదిగ కోటాయి కొడుకు.
రాము, రాజు, రంగడు, పతి—బడిపిల్లలు.
శర్మ—అవతారంకొడుకు.
బంట్రోతు.
స్థలం: బడి. కాలం: ఉదయం 8 గంటలు.

*(దూరంగా బడిగంట కొట్టిన చప్పుడు వినిపిస్తుంది)*

(ప్రవేశం: రాజు)

రాజు: (అటూ, ఇటూ చూసి) అహా! ఈవేళ ఇంకా ఎవరూ రాలేదు. నిజంగా ఈవేళ మనకు సిరి పట్టింది.

(ప్రవేశం: రంగడు)

*(పుస్తకాలు చంకనపట్టి, లాగు ఎగలాక్కుంటూ పరుగెత్తుకు వచ్చాడు)*

రంగడు: ఏమిట్రా! అంటున్నావు?

రాజు: నేను సిరి.

రంగడు: నేను చుక్క.

రాజు: మహా చక్కా.

రాము: కాకపోతే ఏమిటో ఆ ముక్క!

*(దూరంగా నిలబడి అంటాడు. అక్కడినుంచీ అడుగు వేసుకుంటూ పాడుకుంటూ వస్తాడు)*

బలపానికో చింతకాయ
పులు పైనదీ చింతకాయ
పలువరుసకు తీపిమాయ
గెలు పొందినదీ చింతకాయ.

రాజు,రంగడు: ఏమి ఓమిటి?

రాము: బలపానికో చింతకాయ.

రాజు: మహా చక్కా చెప్పావురా! కాకపోతే కోసుకొచ్చి వూరకనే ఎవరిస్తారు వీళ్ళకు. ఏదీ, ఒక తుంపు పెట్టరా.

రాము: ఒట్టురా! ఎవరికీ ఉత్తనే పెట్ట

గూడదని పత్తావే అనుకున్నా!

రాజు: ఓరి నీ దుంపదెగ! మొన్న గారె తుంపు పెట్టలా?

రంగడు: ఓ యబ్బో! మహా పెట్టేవాడికి మళ్ళే!

రాము: చాల్లే. వూరుకోరా. మొన్నా బుల్లెయ్య బూరె ముక్క, నాకు పెడుతూంటే వద్దంది నువ్వు గాదూ!

రాజు: "మా అమ్మ రేపు జిలేబి చేస్తుంది. నేడు జిలేబి చేస్తుంది" అని గలా ఖానే గాని, నిజంగా ఈ దద్దమ్మకు, అరాత రాసే, గిత లేదురా.

రంగడు: ఒరేయి నాజమ్మా! దద్దమ్మ అన్నా వంటే ఒక్క గుద్దుతో మీ కైలాస పురం పెద్దమ్మ దగ్గరకు పంపు తాను.

రాజు: ఏద్దావు లేరా. ముద్దుగా ఓ గుద్దు గుద్దావంటే, అద్దూ పద్దూ లేకుండా మధ్యలో ఉన్న మీ అయ్యమ్మను కలుసుకుంటావు. హాఁ! ఏమను కుంటున్నావో ఈ రాజంటే?

రంగడు: ఒరే! రాజుగా! ఆ ఫోజు మానరా. లేకపోతే నీ బూజు దులుపుతారా.

రాజు: (చేతులు ఎగ దోపుకొంటూ) ఏరోయ్!

రంగడు: (తల తాటిస్తూ) రారోయ్!

రాము: (వాళ్ళను పదిలిస్తూ, ఇద్దరిమధ్యా జేరి)
జలపానికో చింతకాయ
నిలపాలండోయి మీదు హాయి.

పంతులు: (ప్రవేశిస్తూ) అయి! ఎవర్రా అమోతం? ఎప్పుడూ దెబ్బలు తినే రాతే వట్రా!

రాజు: మాస్టారూ, మరే!

పంతులు: సరే సరే కూర్చోండి.

రంగడు: అది కాదండి!

పంతులు: నోరు ముయ్యండి.

(పతి జంకుతూ ప్రవేశిస్తాడు)

పంతులు: ఒరేయి! పతి! ఏమిట్రా ఈ గతి? మతిలేని మనిషివవుతున్నావేరా పతి! రోజూ నీవీ రీతి ఆలస్యంగా వస్తే ఏమిటో నిజాయితీ!

పతి: మరాండి! మరేమో!!....

పంతులు: మరాండి! మరేమో!! ఏమిట్రా ఆ వాగుడు? మధ్యలో ఎక్కడయినా వెడు గుడు గానీ ఆడలేదు గదా.

పతి: లేదండి...మరి...కాదండి...అమ్మేమో అన్నం వండుతూ సినడు ఏడు స్తూంటే, పాపం ఆ పుస్తకం యివ్వరా అంది. కాదంటే కొడు తుందని యిచ్చానండి....మళ్ళీ తీసు కుంటూంటే మారాంజేసి, గారంగా ఏడ్చి చెరిపగం చేశాడండి పుస్తకాన్ని.

పంతులు: సరిపోయింది...ఒరేయి! ఒరేయి!! ఓ అరడజను పుస్తకాలు కొని పసడు ఒక్కొక్కి సంపించరా రోజు కొకటి. ఈసారి ఆ మాటంటే పళ్ళూడ గొడ్తాను వెధవా.....ఆ!....

పతి: అచ్చంగా మా అమ్మ కూడా అలాగే అందండి!

(ప్రవేశం : శర్మ)

పంతులు: ఏరా! కూరగాయలు యింటిదగ్గర యిచ్చివచ్చావా?

శర్మ: సరే నాన్నా....

పంతులు: ఏమిట్రా నాయనా?

శర్మ: ఆయనా అర్ధ శేరిమ్మంటే, అర్ధ సావే యిచ్చాడు.

పంతులు: మెచ్చామలే బంటా. కూర్చోరా కుంకా. అబ్బబ్బ! ఈ బంట్రోతు లున్నారంటే ఇంటి పని చస్తే చెయ్యరు. అందరికీ, సంఘాలు ఎక్కువయ్యాయి. కాస్త మరుకైన కుర్రాణ్ణి పంపుదామా అంటే, చెప్పే చదువేమీ లేదు, చేయించేది వెట్టి అంటారు. ఆహా! ఇవి వెనుకటి రోజులు కాదు గదా! ఆ రోజుల్లో గురువులూ, శిష్యులూ ఎలా ఉండే వారు! అయినా యిప్పుడవన్నీ తవ్వుకొని ఏం లాభం? ఆ రోజుల్లో రాజ్యాలేలిన పిచ్చి మా రాజా లేరి?

(క్లాసులో కొంచెం అల్లరి సాగింది)

ఆ.....ఏమిటంటూ! ఉ. పూ....నిన్న చెప్పిన పాఠాలు?

రాజు: అప్పచెప్ప మంటారా?

పంతులు: మరేమిటంట?

రాజు: ఒంటి దురదకు మందు
దూలగుండ, తెలియచెప్పక
ఇంటి కొచ్చినవాడు ఓటికుండ.
వెంతికూరంత తీపి పంతులయ్య మాట,
పళ్ళుండవయ్య, కాదన్నవారి నోట.

పంతులు: నెక్స్టు.

రాము: ఇంతి కెపుడు, చెల్లు బంతి న్యాయె,
పంత నెపుడు పల్కు పెంకివాడె,
ఇంటికి వాసాలు మింటికి మిసాలు,
బెల్లమంత చేదు, పంతులయ్యమాట,
వెళ్లవేయబడుము, కాదన్నవారి
నిప్పున్న చోట!

పంతులు: అబ్బ! అబ్బ!! ఏం గొప్పగా చెప్పారు! ఏం గొప్పగా! అహ్హహా! అసలు ఈ అవతారం మాష్టరంటేనే దాపరం గ్రామానికి ఆచారం. నిజంగా ఈ అవతారం-అవతార పురుషుడేనయ్యా అని అనుకోవటం. పోనీ...ఆ అవ తారం శిష్యులు ఈ నక్షత్రాలూ అంటే ఏ క్షేత్రంలో చెల్లుబడి కాదూ!...అవతారం! నీ అవతారం తరించిందోయి, కానీ—

రంగడు: మాస్టారూ! మొన్న లెక్కల పని యంలో అన్నీ సయేస్ట్రవలే అని చెప్పారు. ఇప్పుడు కాసీ అంటారే మండీ?...

పంతులు: ఆ....ఆ.....నోరుముయ్యరా కొయ్యా!

(ప్రవేశం : మాదిగ నరిసిగాడు)

నరి: అయ్యా!

పంతులు: ఎవరది?

నరి: నామండా!

పంతులు: అంటే?

నరి: మాదిగ కోటాయి కొడుకుని.... నరిసిగా డంటరండీ నన్ను....హా అమ్మేమో! ఒరేయి....

పంతులు: చాల్లే, అవు. ఎందు కొచ్చా విక్కడికి?

నరి: ఈడ చదువుకుందామని.

పంతులు: నీకా చదువు?

నరి: మరేమండా...

పంతులు: ఉద్యోగం చేస్తానంటావా?



చిత్రం—రూప (దంగేరు)

నరి: ఈడ చదివితే వుద్యోగమవుద్దాండి?

పంతులు: కలెక్టరీ కావాలా? మిలటరీ కావాలా?

నరి: మా బాబాయ్ బావ మరదోడు, మిల టరీలో వున్నడండి. చీయాక్.... అదొద్దండి. నాకు కలటరీనే కావాలి.

పంతులు: కలక్టరీనే కావాలంటావు?

నరి: అవునండి.....మిలటరీ! అదంతా యానం! వాళ్ళదంతా రోసం!!

పంతులు: గ్రాసానికి లేని గాడిదలకు కలక్టరీ కావాలి. మా బాబాయ్, మీ అయ్యా ముత్తె కట్టుక కూచోలా గాడి మాతి దగ్గర గంపలో పొయుకొని? పోరా వెధవా పో! ఏహా! ఏహా! అవి గొడ్లు కాసుకోనే. వెధవలకు కూడా చదువులు! పో! పోయ్ గొడ్లు కాసు కొంటూ, కోతి కొమ్మచ్చులాడు కుంటూ పొట్ట గడుపుకో!...... పో పేరా?

నరి: మీ గెడ్డ మట్టుకుంటానయ్య. మా అయ్య పొమ్మంటే వచ్చుంటి. కిందటేడు మునసబుగారి గేదెలను మళ్ళిత్తే పొట్టనింపేవారు. అయ్య ఎప్పుడూ కొయ్యలా పని చేసేటయ్య. అమ్మ నా ఆలనా, పాలనా చూస్తూ కూలీనాలీ చేసి గాలి చెల్లక కూలి పోతూంటుంది! గుడిసె రోజాగడిస్తే చాలనే తీరులో వుంటూంది. అమ్మా, అయ్యా ఆయిగా ఉండాలంటే నే చదువు నేర్చుకోవాలయ్య. జాలుంచి నన్ను కూడా జేర్చుకోండయ్య.

పంతులు: పోరా వెధవా పో మాల, మాదిగ....నే నెవర్నిరా? నే నెవర్ని? శుద్ధ బ్రాహ్మ ణుణ్ణి. ఓరి మొద్దా! నన్నురా నీకు చదువు చెప్పమంటున్నావు?

రాజు: మాస్టారూ, పాపం!

పంతులు: ఓరి పాపీ! ఆ పాపానికి పరిహారం లేదురా.

నరి: అయ్యా! ఈ పెపంచకంలో కులాలూ, మతాలూ అన్నీ సమాన మనీ, ఇంకా ఏ మేమిటో అనీ మా సిద్దయ్య తాత చెబుతూంటే విన్నాను.

పంతులు: నోర్మూయి! వెధవా! దానికి దేవు డొప్పుకోడురా.

నరి: అయ్యయ్యో! దేవయ్యకు కోపమా! అందరూ ఆయన బిడ్డలే అని చెబు తారే! అట్టా అయితే దేవయ్య కెందు కీ కోపం?

పంతులు: పోతావా పోవా?

నరి: బాబూ!

పంతులు: పో అవతలికి.....

నరి: పోతా బాబూ పోతా!

*(నరిసిగాడు పోతూ ఉంటాడు. నే పథ్యంలో పాట మొదలవుతుంది. అలాగే వాళ్ళవైపు దీనంగా చూస్తుంటాడు)*

ఆశయసిద్ధుల ఆశలు తీరే
రోజులు రావా? రోజులు రావా?
ధనం లేదనీ, కులం లేదనీ,
మానవం చంపుకమనుటేనా? ॥ఆశయ॥
చెప్పే నీతులు, విప్పే సూక్తులు,
చెప్పేవారికి చెందవివేనా?
కప్పగంతుల లోక గమనమే,
చప్పచప్పగా చనుటేనా? ॥ఆశయ॥
రక్తమాంసములు, ముక్తి సూక్తులూ
ఒకటేఅయినా, సకలము లేరా?
అధికారముతో అంధుల జేయుట,
ఎంతకాల మిటు, సాగునులేరా?
॥ఆశయ॥

*(పాట అయిపోగానే నరిసిగాడు వెనుదిరిగి ఒక్కొ అడుగే వేసుకుంటూ బయటికిపోతుంటాడు)*

శర్మ: నాన్నా, పాపం!

రాజు: మాస్టారూ! మీ కెందుకు కోపం?

రంగడు: విమోచన చెయ్యండి, వాడి శాపం.

రాము: వెయ్యండి మాస్టారూ, వాడి ముఖాన ఇంత ధూపం.

పతి: మారిపోతూంది లెండి, ఈ లోకం.

పంతులు: నిజంగా వాడు మాదిగవాడై పుట్ట టమే లోపం. అయినా శాయశక్తులా ప్రయత్నిద్దాం. నరిసిగా? ఒరే నరిసిగా?

రాజు: ( మెల్లగా ) ఒరే రామూ! మా అమ్మ రేపు అరిసె లొండుతుంది నీకు పెడ తాగా! నా కంత చింతకాయ పెట్టరా!

రాము: ఒట్టురా అయిపోయినై ( సంచిలో నుండీ తీసి నోట్లో పెట్టుకుం టాడు ).

నరి: ( తిరిగి వచ్చి ) అయ్యా!

పంతులు: ఒరేయి! ఇంటికి పోయి పలకా బలపం తెచ్చుకో.

నరి: అయ్యోరూ! మన్నించుకోండి. ఇయ్యాల కెవరిదో ఒకరిది అడిగి ఎత్తుకొచ్చుకుంటా గాని, రేపు పెంద రాళ అమ్మతో చెప్పి తెమ్మంటా లెండి?

పంతులు: సరే! పో!..

నరి: దణ్ణాలండి!!

(నిష్క్రమణ)

పంతులు: ( పుస్తకం తెరిచి ) తియ్యండి రా, అబ్బాయిలూ! పుస్తకాలు తియ్యండి. ఆ! తొంభై అయిదో పేజీ. అవ తారం సూక్తులు.

స్త్రీకి గల్గిన సిగ్గు, పురుషులకున్నచో చింత,
పురుషులకున్న, కోపమె స్త్రీలకున్న యంత.
బిడ్డల గన నేర్చుట పురుషులొంతు,
గెడ్డపై సేద్య మొనర్చుట, స్త్రీల వంతు.
నిజమని ఎంచకు పంతులయ్య మాట
కాదన్న వారినోట పళ్లేరు బాట!

రాజు: బలే పాట మాస్టారూ! బలే పాట! మరేమో మా ఇంటి ప్రక్క.....

పంతులు: నోరు ముయ్యరా శిష్యా.

మాడు పోటున్నచో మంగలి యవుస రంబు,
గూడు పోటున్నచో వడ్లవాని యవుస రంబు,
మంగలికి నత్తి లేకున్న కత్తి యవుస రంబు
వడ్లవానికి సుత్తి లేకున్న నెత్తి యవుసరంబు
జగమె మిథ్య యన్నడు పంతులయ్య, బాల
గజము గుడ్డ, నీ చొక్కాకు చాల!


రాజు: ఏం పాట మాస్టారూ? ఏ అవతా రంలో నండీ రాముడూ!...

పంతులు: ఒరేయి రాముడు దేవుడురా. ఈ అవతారంలాంటి వాడే ఆ అవతార పురుషుడూను. ఒరేయి రామూ, మొన్నటి పద్యం?

రాము: మొన్న విన్నను ఛేద మెన్నగ నేల?
మనినంతకాల మొక దినంబె గాదె,
లోన నున్న జీవుని పైనయాన,
చావు బ్రతుకుల దూర మొక్కజాన,
తనమె దినమనుట, మా పంతులయ్యో గాక,
లేదన్న వారి జీవు దేగుగాక!

*(తెరలో—అమ్మో! అయ్యో! రక్షించండి! రక్షించండి!)*

బంట్రోతు: ( త్వరగా ప్రవేశించి ) అయ్యా!




చిత్రం—ఎస్. జయదేవ్‌బాబు
(మద్రాసు-21)

పంతులు: ఏమి కొయ్యా!

బంట్రోతు: పిల్లలను ఎద్దు త్రొక్కితే ఏమవు తుందండి?

పంతులు: ఆ ఎద్దు ఎంత బరువో పిల్లలు చూస్తారురా మొద్దా.

బంట్రోతు: చిత్తం!....బరువు మోపలేక?....

పంతులు: ( ఆవేశంగా ) ఎద్దు అనగ ఎంత? ఎ, దక్కొమ్మిస్తే దు.
"దు" క్రింద "ద" వత్తిస్తే "ద్దు" "ఎద్దు"
మొద్దు ఎద్దనగ రెండక్షరాలు,
ముద్దు పిల్లలు మోయ నుద్దియైన వారలె
శుద్ధి తెలుపదు పంతులయ్య నోట,
కాదన్నవారి నాలుకుండదయ్య నోట!

బంట్రోతు: ఆహా! ధన్యుణ్ణి స్వామీ ధన్యుణ్ణి! ఎప్పుడో యీది బాగోతంలో పాడేడి శామ! మళ్ళా ఈనాడు పాడాల మంది. యాందోలే నోటి కొచ్చిందే




ఊహూఁ హూఁ

ఒక టీ చెంచాడు వుడ్‌వార్డ్స్ 'గ్రైప్‌వాటర్' ఇస్తే చాలు మీ శిశువు ఏడుపు మాని...సుఖంగా నిద్రించును!

శిశువుల జబ్బులు - వాయువువల్ల కడుపు ఉబ్బరం, పళ్లు చేయువప్పుడు జబ్బులకు, వుడ్‌వార్డ్స్ మాత్రమే సమకూర్చగల నివారణ కావలెను. వంద ఏళ్లకు మించి తల్లులు వుడ్‌వార్డ్స్ వాడుచూ శిశువులను పుష్టికరంగా పెంచియున్నారు.

వుడ్‌వార్డ్స

'గ్రైప్ వాటర్'

ప్రపంచమంతటా 100 ఏళ్లనుంచి వాడబడుచున్నది.



అధికారయుత ఏజెంట్లు: హెర్బర్ట్స్ సన్స్ లిమిటెడ్., బొంబాయి, కలకత్తా మరియు లక్నో ● టి.టి. క్రిష్ణమాచారి అండ్ కో., మద్రాస్ ● ఎమ్.జి. షహాణి అండ్ కో., (ఢిల్లీ) ప్రైవేట్ లిమిటెడ్, ఢిల్లీ.

Aiyers AT 341-TL.

## బడి గంటలు

గటూ. రాగమా? తాళమా?
పద్యమా? పాటమా? ఏయ్యవయ్యా
నాలుగువ్వర (అవివాలిక్కొరుక్కొని)
ఎట్టుము మోసి శుద్ధియై పది మీ
చిన్నపిల్ల,
శుద్ధ రక్తమె పారె దేహ మెల్ల.
అద్దమోలె చూడ, మనిషి యమట
కల్ల,
యిద్ది కాదనుట వేసొల్ల,
శుద్ధి విజము రెండు బంట్రోతు
బాట,
ముద్ద విలువదు మమ్ము కాదన్న
వారి నోట!

పంతులు: ఆ.....ఏమిటా మాట?

బంట్రోతు: యామూండీ పంతులూ, ఎలావుంది పద్దెం? ఎప్పుడో చిన్నతనంలో పాడ్నా. యామద్దె యాడా? పూహా.

పంతులు: నీ పద్యానికి హార్మనీ ఒక్కటే తక్కువయుందిరా నాయనా. అసలు సంగతేమిటో చెప్పేడవమంటే?

బంట్రోతు: అయ్యా! మీ చిన్నపిల్ల, మీ దగ్గరకవి రాబోతుంటే ఆగరి కంచువారి లేఅంచు ఆ బోతు వీధు లంట పరుగెత్తుతూ....మీ చిన్న పిల్ల....

పంతులు: ఆ పిల్లా! అయ్యో పిల్లా!! పుట్టక ముందు తొమ్మిది నెల్లా, పుట్టాక తొమ్మిదేళ్ళా, నీకుమారేళ్ళాఅయ్యా యంటే!

బంట్రోతు: అంటే అయ్యా....ఎందరో పెద్ద పెద్దోళ్ళే ఆపితే ఆగలా....ఆహా! ఆ కోటాయిగారి వరిపిగాడట....

పంతులు: ఆ వెధవేనా దాన్ని విప్పింది....వెధవ గాడిద! గాడిద వెధవ!....కాకపోతే రెండూను.

బంట్రోతు: అదిగాదండీ.....ఆ వరిపిగాడూ....

పంతులు: వరిపిగాడూ లేదూ! ఆరిపిగాడూ లేదూ. పద! పద!!....ఒరే అబ్బాయిలూ, కదలకుండా కూర్చోండి. కదిలారా కాళ్ళేస్తాను. కాదు కాదు చీరేస్తాను.....ఆ....

(పంతులు, బంట్రోతు తొందరగా బయటికి పోతారు)

రాము: బలపానికో చింతకాయ! బలపానికో చింతకాయ!!

రంగ: ఒరేయ్! మొన్న పాలటుకులు పెట్టలా? కూనంత పెట్టరా.

శర్మ: రామూ! మొన్న నా బొమ్మ జేసిన వేపుడు బియ్యం పెట్టలా?

రాజు: ఒరేయి, మొన్న జిలేబి తెచ్చి గలభా చెయ్యకుండా చాటుగా పెట్టలా? కూసంత పెట్టరా.

రాము: ఒరేయి! అందరికీ పెడతా గానీ! నే చెప్పే పాట పాడండి!

*(రామూ చెబుతుండగా, అందరూ అడుగేసుకుంటూ పాడుతారు)*

ఓ బొజ్జ గణపయ్య! ఈ బుజ్జి దేవులకు,
బొజ్జలే నింపాలి? బొజ్జలే నింపాలి.
చదువులే నీయొద్ద బదులుచ్చుకుంటాము
వద్దులే నీ కింక వడ్డీలా ఇస్తాము. ॥ఓ బొజ్జ॥
గుజ్జు మిాగడలతో బొజ్జలే నింపమని
అమ్మతో చెప్పించు, అప్పించుకోమయ్య,
చెప్పించుకోకయ్య!
ఉండ్రాళ్ళ చవితికే గుండ్రాళ్ళు పోస్తాము,
బండ్రాళ్ళు లేవయ్య, గుండ్రాళ్ళే వున్నాయి. ॥ఓ బొజ్జ॥
అమ్మతోడను జేరి, చాడీలు చెప్పేటి,
పోకిరీలకు, నీకు పోలికే లేదయ్య,
ఉండ్రాళ్ళు చాలయ్య, మాగోడు వినవయ్య,
ఆడాలి, పాడాలి, ఈ నెలవు పీడాలి. ॥ఓ బొజ్జ॥
అ, అలు నేర్చేసి, అమ్మతో చేరాలి,
ఇ, ఈలతో మేము, యింతయ్యి పోవాలి,
ఒళ్ళోకి రాగానె, బళ్ళోకి పొమ్మంటు,
బి. ఏలు, ఎమ్మేలు అమ్మలకు మా మేలె ॥ఓ బొజ్జ॥

*(పాట అయిపోగానే రామూ అందరికీ చింతకాయలు పంచుతాడు. అందరూ లొట్టలు వేసుకు తింటూ ఉండగా, పంతులు నరిసిగాణ్ణి చేతులమీద ఎత్తుకువస్తాడు. నరిసిగాణ్ణి క్రింద దించగానే పిల్లలందరూ చుట్టూ మూగుతారు)*

పంతులు: కూర్చోండిరా గాడిదల్లారా! బాబూ! నరిసిగా! ఇంత త్యాగం చేస్తావని కలలో కూడా అనుకోలా. ఇంత చిన్నతనంలో ఇంత త్యాగానికి.... శెభాష్. నరిసీ! శెభాష్! వీరుడివంటే నీవే, నరిసిగా నీవే. ఒరేయి బిడ్డల్లారా వినండి. చూడండి ఈ నరిసిగాణ్ణి.

వేలెడంత లేడు. ఎంత త్యాగం. ఎంత త్యాగం .... ఆ.... ప్రతి విద్యార్థికీ ఉండవలసిన లక్షణం. పట్టుదల, దయ సాహసం. అదే విద్యార్థి దశలో అలవడవలసిన దిట్టతనం. లోకమంటే తెలియని ఈ కూన.....ఉస్స్.... ఓసాటి ప్రాణికోసం, మేటిగా సాహసించాడు. నాలాటి వాళ్ళకూ, మిాలాటి వాళ్ళకూ ఓ చక్కటి గుణపాఠం నేర్పాడు.

ఎవరు చదువు కావాలీ, కావాలీ అని కొట్టుమిట్టాడుతున్నారో, వాళ్ళ కది దూరం చేయబడి ప్రకాశించవలసిన ఆ రత్నాలు, అజ్ఞానమనే అంధకారంలోకి దొర్లిపోతున్నాయి. ఎవరికి బలవంతంగా కట్టబెట్టాలని చూస్తున్నారో, వాళ్ళు ఎందుకూ పనికిరాని చవట లవుతున్నారు. అవకాశం లేక కొందరూ, ఉన్నదాన్ని వినియోగించక మరికొందరూ, చివరికి అందరూ అజ్ఞానులై పోతున్నారు. అందుకే అబ్బాయిలూ పూర్తిగా వినండి. కులం, మతం మనిషికి ప్రధానం కావు, గుణమే ప్రధానం అని పాటాడు. హెచ్చు తగ్గు భేదాలు, పుచ్చు మార్గాలు అవే అచ్చ సూక్తిని మనకు అప్పగించాడు. చూడండి, ఈ నరిసిగాణ్ణి.....నేర్చుకోండి!

మంచి, చెడు...ఈ రెంటిలో ఏది అలవడినా అది విద్యార్థి దశలోనే. ప్రతి మనిషికీ విద్యార్థి దశ సుఖ సంతోషాలతో కూడింది. అలాంటి సదవకాశాన్ని కల్మషం చేసుకొని, జీవితాలను నమ్ము చేసుకోకండి.

ఈనాటి విద్యార్థే రేపటి దేశ సౌభాగ్యానికి పట్టుగొమ్మ. ఆ లక్ష్యాన్ని అలక్ష్యం చేయకండి! ఆచరించి, మృదు మధుర జీవితాలలో కాగితాలుకండి. లేవండి. విద్యార్థులూ లేవండి.

బాబూనరిసీ!....నీ కెంత కష్టం కలిగింది! సుఖ దుఃఖాను [illegible] నీవే ఈ బాధగా, గాథగా ఈ దగ్గరు బాబూ! స్వార్థ [illegible] దొరి, అమాయకతను అవలకు నెట్టి, నీవో కీర్తివంతుడ వయ్యావు. మిా అమ్మ వచ్చి నరిసి ఏడీ అని అడిగితే ఏం చెప్పను, బాబూ! ఏం చెప్పను?

నరి: 'అమ్మా!' (అంటూ అటూ, ఇటూ చూడు).

పంతులు: ఆ....వాడు! నరిసిగా! నరిసిగా!

నరి: అయ్యోరూ దండాలు! నేను కంకపేరుసవుతానండీ!

పంతులు: అవుతావు, బాబూ, అవుతావు. నా కష్టంతా నీకు ధారపోస్తాను. విన్నో గొప్పవాణ్ణి చేస్తాను.

నరి: అయ్యోరూ! అమ్మా అయ్యలతో చెప్పేదా ఇలా అని?



చిత్రం — గీత (విజయవాడ)

పంతులు: చెప్పు బాబూ చెప్పు! పద. నేనూ వస్తాను.

నరి: అయ్యోరూ! ఆ మురికి పేటలోకా?

పంతులు: అవి మురికిపేటలుకావు. న్యాయానికి, ధర్మానికి, ధైర్యానికి దేశానికే కంచుకోటలు..... కంచుకోటలు. పద బాబూ పద!

(తెర: తెరలో పాట)

చదివిన రోజుల సరిగమలే,
మిగిలిన కాలపు పదములు రా,
ఏవిధి గతులను ఏగిన గాని,
ఆ నిదానే, [illegible] రాధనా.

(సమాప్తం)